క్లుప్తంగా

ఘనంగా రంజాన్, ఉగాది వేడుకలు

ఏన్కూరు: మండలంలోని బురదరాఘవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రంజాన్, ఉగాది వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, సేమియా చేసి విద్యార్థులకు అందించారు. ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాగి సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో ఉగాది సంబురాలు

కల్లూరురూరల్: మండలంలోని ముచ్చవరం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సూపర్‌వైజర్ సుజాత ఆధ్వర్యంలో ఉగాది పండుగ సంబురాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం లబ్ధిదారులైన బాలింతలు, గర్భిణులు, చిన్న పిల్లలకు ఉగాది పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి, పాయసం తినిపించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శైలజ, వరలక్ష్మి, జ్యోతి, సులోచన పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

వైరా: ప్రభుత్వం తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ.. సీపీఐ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహసీల్దార్ కేవీ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు మాట్లాడుతూ.. మక్కలు క్వింటాకి రూ.3 వేలు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ నాయకులు కొండా రామకృష్ణ, మాటుకొండ గాంధీ, ఎస్‌కే ఖాదర్, గారపాటి అశోక్, మిట్టపల్లి రాఘవరావు, దొబ్బల కృష్ణయ్య, ఎస్‌కే షరీఫ్, బండారుపల్లి ముత్తయ్య, బండారుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

108 టెక్నీషియన్‌కు అవార్డు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి 108 టెక్నీషియన్ గొల్ల మండల కృష్ణకు రాష్ట్రస్థాయి ఉత్త మ అవార్డు లభించింది. ఈ ప్రశంసాపత్రాన్ని 108 ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ శనివారం సత్తుపల్లిలో అందించారు. అంబులెన్స్‌లో రోగులకు, క్షతగాత్రులకు అందిస్తున్న సేవలకుగాను కృష్ణకు స్టార్ ఈఎంటీ అవార్డు అందించారు.

గుండెపోటుతో యువకుడి మృతి

కారేపల్లి: మండల కేంద్రానికి చెందిన యువకుడు శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. కారేపల్లి మెయిన్ రోడ్డుకు చెందిన పిట్టల వెంకటేష్(28) వెల్డింగ్ షాపు నిర్వహిస్తుంటాడు. శనివారం ఉదయం ఇంట్లో ఆయన గుండెల్లో నొప్పి వస్తోందని కుప్పకూలగా కుటుంబీకులు ఇల్లెందు ఆస్పత్రికి తరలించేలోగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయనకు భార్య లావణ్య ఉన్నారు. ఈమేరకు వెంకటేష్ మృతదేహం వద్ద ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు నివాళులర్పించారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

చింతకాని: మండలంలోని జగన్నాథపురం గ్రామ సమీపంలో చిన్నమండవ మున్నేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శనివారం పోలీసులు పట్టుకున్నారు. చిన్నమండవ మున్నేరు నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

వేలంపాట

తల్లాడ: తల్లాడ గ్రామ పంచాయతీ పరిధిలోని 14 షాపులకు శనివారం వేలంపాట నిర్వహించారు. పంచాయతీ ఈఓ కృష్ణారావు అధ్యక్షతన ఎంపీడీఓ సురేష్ కుమార్ సమక్షంలో వేలంపాట నడిపారు. ఒకటి నుంచి 14 షాపులకు గానూ.. 10వ నంబర్ షాపు మినహా మిగిలిన అన్ని షాపులకు పాట పూర్తి అయ్యింది. ఒక్కో షాపు రూ.5 వేల నుంచి 6 వేల వరకు వ్యాపారులు పాడి షాపులను దక్కించుకున్నారు. దీనికి సంబంధించిన డిపాజిట్లు పంచాయతీ సిబ్బంది స్వీకరించారు.

విచారణ

కల్లూరురూరల్: మండలంలోని చిన్నకోరుకొండి గ్రామపంచాయతీ కార్యదర్శిపై వచ్చిన పలు ఆరోపణలపై ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ రంజిత్‌కుమార్ శనివారం విచారణ చేపట్టారు. చిన్నకోరుకొండి పంచాయతీ కార్యదర్శి వ్యవహార సరళిపై గ్రామస్తులు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా.. ఆయన ఆదేశానుసారం పంచాయతీలో పలు రికార్డులను పరిశీలించారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి.. ఆయన సేవలను స్మరించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సంప్రదాయ వస్త్రధారణలో యువతులు

ఉగాది శోభ..

తెలుగింట ఉట్టిపడుతున్న సంప్రదాయం

సండే స్పెషల్

సత్తుపల్లిటౌన్: ఒకప్పుడు తెలుగు బాలికలంటే వస్త్రధారణ మొదలుకొని అలంకరణ వరకు తెలుగుదనం ఉట్టిపడేలా.. ఇంటికి కాంతినిచ్చే వెలుగు దీపాల్లా ఉండేవారు.. మారుతున్న కాలంతో పాటు వీరి వేషధారణ, ప్రవర్తనలోనూ పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. పాశ్చాత్య విపరీత పోకడలు విశ్వవ్యాప్తంగా విస్తరించటం ద్వారా ఈ పెడదోరణులు మన తెలుగు సమాజంలోకి విస్తరించాయి. కట్టు, బొట్టు, కట్టుబాట్లు కనుమరుగయ్యాయి. వేషభాషల్లో వచ్చిన పెనుమార్పుల కారణంగా ఎవరు అబ్బాయో.. ఎవరు అమ్మాయో తెలుసుకోవటం క్లిష్టమౌతుంది. కాలంతో వస్తున్న మార్పు ఇప్పటి బాలికల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

సంస్కృతి సంప్రదాయాలతో..

సంస్కృతి సంప్రదాయాల పోకడలను అభిమానించి ఆదరిస్తున్నారు. ముఖ్యంగా తెలుగు తల్లుల్లో వస్తున్న ఈ మార్పు బాలికల ఆలోచన విధానంలో మార్పుకు దారి తీస్తుంది. తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ ఉగాది. తల్లులు తాము స్వయంగా సాంప్రదాయ దుస్తులు ధరిస్తూ తమ ఆడబిడ్డలను ప్రోత్సహిస్తున్నారు. దరిమిలా జీన్స్ పాయింట్ల స్థానంలో పవడాలు చోటు చేసుకుంటున్నాయి. టీషర్టులకు బదులుగా జాకెట్లు, ఓణీలు ధరిస్తున్నారు. కత్తిరింపుల జుట్టుకు బదులుగా ఒకటి, రెండు జడలు వేసుకొని తెలుగు సంప్రదాయానికి పట్టుకొమ్మల్లా నిలుస్తున్నారు. ఇక బొట్టు, కాటుక, చెవులకు మెడలు ఆభరణాలతో పదహారణాల తెలుగు పిల్లల్లా శోభిస్తున్నారు.

పెద్దల సూచనలు పాటిస్తా..



సంప్రదాయ వస్త్రధారణకే ప్రాధాన్యత ఇస్తా. పండుగలకు, ఫంక్షన్లు, పెళ్లిళ్లకు వెళ్లేటప్పుడు తెలుగుదనం ఉట్టిపడేలా వస్త్రధారణ చేస్తాం. తెలుగు ఇంటి సంప్రదాయాన్ని ఆచరించాలని పెద్దలు చెప్పిన సూచనలు పాటిస్తున్నా.

– సీహెచ్ హాసిని, సత్తుపల్లి

సంప్రదాయం పాటిస్తూ..



మాపాప శిరీష విదేశాల్లో స్థిరపడింది. బాల్యం నుంచే తెలుగింటి సంప్రదాయాన్ని పాటించేలా తీర్చిదిద్దాం. అక్కడ కూడా ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ ఉగాది వేడుకలను సంప్రదాయంగా నిర్వహిస్తున్నారు.

– కె.ఆదిశ్యామకృష్ణ, సత్తుపల్లి

ఆదర్శ నాయకుడు జక్కంపూడి

విగ్రహావిష్కరణ సభలో మంత్రి తుమ్మల



కృష్ణమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

తల్లాడ: సుదీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగిన జక్కంపూడి కృష్ణమూర్తి ఆదర్శ నాయకుడిగా నిలిచారని, ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేశారని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ మండలం బిల్లుపాడులో మాజీ సర్పంచ్, సొసైటీ మాజీ అధ్యక్షుడు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహం, జెడ్పీహెచ్ఎస్‌లో సరస్వతీ దేవి విగ్రహాన్ని శనివారం మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృష్ణమూర్తి పనిచేశారని తెలిపారు. రాజకీయాల్లో ఒడిదుడుకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం, నమ్ముకున్న ప్రజల కోసమే పాటుపడ్డారన్నారు. తొలుత మంత్రి తుమ్మలకు స్వాగతం పలుకుతూ బిల్లుపాడు క్రాస్ నుంచి మోటార్ సైకిళ్లు, కార్ల ర్యాలీ నిర్వహించారు. ఆతర్వాత జెడ్పీహెచ్ఎస్‌లో అన్నదానం ఏర్పాటుచేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, వివిధ పార్టీల నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, వాసిరెడ్డి రామనాథం, వెంకటేశ్వరరావు, నరసింహారావు, వేమా సతీష్, జయరావు, మారెళ్ల లక్ష్మణ్‌రావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, తాతా భాస్కర్‌రావు, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి కిషోర్, రాము, చంద్రశేఖర్, దీవెల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ అందిస్తున్న డాక్టర్ సురేష్

సత్తుపల్లి: పట్టణంలోని ఎస్‌డీ గ్యారేజ్ సెంటర్లో మోటార్ సైకిల్ మెకానిక్‌లు ఎస్‌కె బాబు, ఎస్‌కె సుభాని ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ కూలింగ్ చలివేంద్రాన్ని శనివారం న్యూస్టార్ పిల్లల ఆస్పత్రి వైద్యుడు రామాల సురేష్ ప్రారంభించారు. గత 24ఏళ్లుగా సేవాభావంతో వీరు చలివేంద్రాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోరిశెట్టి సాంబశివరావు, జీబీమాల్ మేనేజర్ భాస్కర్, మిద్దే శ్రీను, మాజీ కౌన్సిలర్ మట్టా ప్రసాద్, షేక్ ఇమామ్, సయ్యద్‌గౌస్, మధు పాల్గొన్నారు.

న్యూలక్ష్మీపురంలో..

ముదిగొండ: మండలపరిధిలోని న్యూలక్ష్మీపురంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి శనివారం ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి సురేష్, మాజీ సర్పంచ్ ఎండీ అజ్గర్ పాల్గొన్నారు. అనంతరం ముత్తారం, వంద్రేగుపల్లి, ఖానాపురం, న్యూలక్ష్మీపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడారు.

సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి: గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బీటెక్ 4వ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, విభాగాధిపతులు అభినందించారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

చింతకాని: అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని డీఈఓ సోమశేఖరశర్మ తెలిపారు. ఇన్‌చార్జ్ ఎంఈఓగా, మత్కేపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ చేయనున్న వీరపనేని శ్రీనివాసరావు దంపతులకు శనివారం కొదుమూరులో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈఓతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఆయనను సన్మానించి మాట్లాడారు. తొలుత గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవికుమార్, రామకృష్ణ, రాజశేఖర్, భానుప్రకాశ్, కూరపాటి అనంతరాజు, శ్రీనివాసరావు, చావా రవి, దేవరకొండ సైదులు, యలమద్ది వెంకటేశ్వర్లు, కనపర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈఓ..

మండల పరిధిలోని నాగులవంచ పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ శనివారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో వి ద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.

హామీలు అమలు చేయాలని వినతి

బోనకల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ.. సీపీఎం ఆధ్వర్యంలో రామాపురం జీపీ ఎదుట ధర్నా నిర్వహించి కార్యదర్శి సుగ్గల నరేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ సభ్యుడు బందం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్‌కు ఈ సారి ప్రజలే గుణపాఠం చెబుతాని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, రామారావు, శ్రీనివాసరావు, ఉప్పలయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సాంస్కృతిక కళా ప్రదర్శనలు

మధిర: శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మధిర రైల్వే కాలనీలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఈ నెల 30 నుంచి సాంస్కృతిక కళా ప్రదర్శనలు జరుగుతాయని నిర్వాహకుడు డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30న రాత్రి 8 గంటలకు సాంప్రదాయ భక్తి నృత్యాలు, ఏప్రిల్ 1న రాత్రి 8 గంటలకు భక్తి రంజని, భక్తి గీతాలహరి, 3న రాత్రి 8 గంటలకు తెలంగాణ సంగీత నాటక అకాడమీ వారిచే కూచిపూడి, ఆంధ్ర నాట్యం, పేరిణి శివతాండవం నృత్యాలు ఉంటాయని పేర్కొన్నారు. అదే రోజు రాత్రి 9 గంటలకు నాన్న నేనొచ్చేస్తా సాంఘిక నాటకం, 5న రాత్రి 8 గంటలకు బాలనాగమ్మ జానపద నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మధిర: మధిర సీపీఎం కార్యాలయంలో శనివారం దెందుకూరు గ్రామానికి చెందిన భీమనపల్లి యువకుడు వివేక్‌కి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించారు. మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చొరవతో మంజూరైన ఈ చెక్కును సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు.. లబ్ధిదారుడికి అందించారు.

చింతకానిలో..

చింతకాని: మండల కేంద్రంలో లబ్ధిదారులకు శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న చింతకాని గ్రామానికి చెందిన రామరాజు, రేపల్లెవాడకు చెందిన మడుపల్లి భాస్కర్‌రావు, చిన్నమండవలోని ఆత్మకూరి అనీషా, వందనం గ్రామానికి చెందిన శంకరయ్య వైద్య ఖర్చుల నిమిత్తం.. భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.97,500 విలువైన చెక్కులను అందించారు. కాంగ్రెస్ నాయకులు భాస్కర్, పాషా, మజీద్, సంజీవరెడ్డి, పూర్ణచందర్‌రావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజా వ్యతిరేక పాలన

ఎర్రుపాలెం: అమలుకాని అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని బీజేపీ జిల్లా కమిటీ అధ్యక్షుడు కోటేశ్వరరావు అన్నారు. శనివారం తొలుత తెలంగాణా తిరుపతి జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి.. శ్రీవారిని, శ్రీఅలివేలు మంగ, శ్రీపద్మావతి అమ్మవార్లను దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. అనంతరం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల కమిటీ అధ్యక్షులు నూతక్కి నర్సింహారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భావజాలాన్ని అనుసరించాలి



వైరా: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్ భావజాలాన్ని అనుసరించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి అనిల్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ తెలిపారు. ఏఐసీసీ పిలుపులో భాగంగా శనివారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ నినాదంతో ముందుకు వెళ్లాలన్నారు. శీలం వెంకటనర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, జైపాల్, రంగారావు, సీతారాములు, అశోక్, గంగారావు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం నశిస్తుంది..

కారేపల్లి: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ తీరుతో ప్రజాస్వామ్యం నశిస్తుందని, రాచరిక పాలన సాగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం కారేపల్లిలోని శ్రీలక్ష్మికోటెక్స్ జిన్నింగ్ మిల్లు ప్రాంగణంలో మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదే విధంగా కారేపల్లి జామే మసీద్‌లో ముస్లిం సోదరులకు ప్రభుత్వం అందిస్తున్న ఇఫార్ విందులో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనీల్‌కుమార్, నాయకులు మంజుల, దేవ్లానాయక్, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, తిరుపతిరావు, టోనీవీరప్రతాప్, శ్రీనివాసరావు, జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు మున్నీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని నిరుపేదలకు భరోసా



కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిరూరల్: భూమిలేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో ఏడాదికి రూ.12వేలు అందిస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శనివారం మండలంలోని రుద్రాక్షపల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నందున.. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం ఎండలు దృష్ట్యా పని ప్రదేశాల్లో టెంట్లు, మంచినీళ్లు, ప్రాథమిక చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తుందన్నారు. కార్యక్రమంలో రుద్రాక్షపల్లి కాంగ్రెస్ నాయకులు భరత్‌కుమార్, భూపతిరెడ్డి, అర్జున్, కృష్ణ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న 6వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్

సత్తుపల్లిటౌన్: నూతన న్యాయ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లి కోర్టులో శనివారం ఐదు సంవత్సరాలు నిండని జూనియర్ న్యాయవాదులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.గోపాలరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల వెంకటేశ్వరరావు, సెక్రటరీ సాధు కృష్ణయ్య, చారి, చీఫ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి బోయినపల్లి రవి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గొడుగులు వితరణ

సత్తుపల్లిరూరల్: సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని రోడ్డు పక్కన చిన్న వ్యాపారులకు ఐదు స్టాండ్ గొడుగులను శనివారం ట్రస్ట్ నిర్వాహకురాలు కొనకళ్ల సుధారాణి అందించారు. ఎండాకాలం కావటం వల్ల ఎండకు ఇబ్బంది పడుతున్నందున.. గొడుగులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుధారాణికి దినసరి వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

లాభాల బాటలో ముందడుగు

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లాభాల బాటలో పయనిస్తూ రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని చైర్మన్ పాలెపు రామారావు పేర్కొన్నారు. శనివారం చెన్నూ సొసైటీలో ఏర్పాటు చేసిన మహాజన సభలో సొసైటీ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. సొసైటీ పరిధిలోని రైతులకు ఇప్పటి వరకు రూ.10.42 కోట్లు రుణాలుగా అందించామని, రూ.3.30 కోట్లు ప్రభుత్వం వ్యవసాయ రుణాల మాఫీ చేసిందన్నారు. రూ.18లక్షలతో గోదాము నిర్మించామని, చంద్రుపట్లలో రూ.32 లక్షలతో మరో గోదాం నిర్మించామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ మురళీ, సొసైటీ డైరెక్టర్లు వెంకటేశ్వరరావు, భాస్కర్‌రావు, రాములు, వెంకటేశ్వరరావు, పెద్దరామారావు పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ

మధిర: ఇటీవల రాజమండ్రి వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ.. శనివారం మధిర పట్టణంలో క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న హోసన్నా మందిర్ నుంచి ఆర్ జీకే కాంప్లెక్స్, వైరా రోడ్డు మీదుగా వైఎస్సార్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది.

సన్మానం..



న్యాయవాది శ్రీనివాసరావును సత్కరిస్తున్న సభ్యులు

ఎర్రుపాలెం: ఈ నెల 27న నిర్వహించిన మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మండలకేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది గంధం శ్రీనివాసరావును శనివారం నవతరం సంఘం గౌరవ అధ్యక్షుడు దోమందుల సామేలు, అధ్యక్షుడు కోట లోకేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమేష్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన సేవలను ప్రశంసించి, భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ముత్యాలరావు, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, షేక్ లాలు, బాజీ, తదితరులున్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ఎర్రుపాలెం: పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ ఉషాశారదకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలను మోసగించి పాలన చేస్తున్న ప్రభుత్వ మెడలు వంచేలా సీపీఎం పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వీరయ్య, జిల్లా కమిటీ సభ్యుడు వీరయ్య, డివిజన్ కార్యదర్శి గోపాలరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బంతిపూలకు గిరాకీ..



కళకళలాడుతున్న బంతిపూల తోట

మధిర: ఉగాది పండుగతో పాటు వివిధ శుభకార్యాలు జరుగుతున్న నేపథ్యంలో బంతిపూలకు గిరాకీ పెరిగింది. ఆత్కూరు, దెందుకూరు, మడుపల్లి, మాటూరు తదితర గ్రామాల సమీపంలో బంతిపూల తోటలను పెంచుతున్నారు. సాధారణంగా ఎండలు విపరీతంగా పెరిగిన తరుణంలో పూల దిగుబడి తక్కువగా ఉంటుంది. పూల తోటల యజమానులు సుదూర ప్రాంతం నుంచి నీటి తడులు అందించి ఆయా పూల తోటలను కాపాడుతున్నారు. దీంతో తోటలు అందంగా కళకళలాడుతున్నాయి. కేజీ బంతిపూలను రూ.60 చొప్పున అమ్ముతున్నారు. అదే విధంగా పూలను దండలుగా అల్లి ఆలయాల్లో, ఇళ్ల ముంగిట అందంగా అలంకరిస్తున్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు..



మధిర: ఇఫ్తార్ విందులో ముస్లింలు, అధికారులు

మధిర: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం మధిర పట్టణంలోని రాయపట్నం రోడ్డు సమీపంలో ఉన్న జామియా మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్ష విరమణ అనంతరం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మధిర సీఐ మధు తదితర అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులకు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావు శనివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలను ఘనంగా సత్కరించి ఖర్జూరాలు తినిపించి ఉపవాసాన్ని ఉపసంహరింప చేశారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు హుస్సేన్, మౌలానా, గౌస్‌మియా, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ..



కల్లూరు: ముస్లిం కుటుంబాలకు తోఫా అందిస్తున్న ఆర్డీఓ రాజేందర్

కల్లూరు: జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో సభ్యుడు ఎస్‌డీ అమీరుద్దీన్ గృహంలో అమీరుద్దీన్‌తో పాటు భద్రాచలం ఎంపీఐ సంగం వెంకట పుల్లయ్య, సీఐ హనూక్, మహ్మద్ సలీమ్‌ల సహకారంతో రూ.75 వేల విలువైన రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. ఈ సరుకులను ఆర్డీఓ ఎల్.రాజేందర్ 150మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు శనివారం అందించారు. కార్యక్రమంలో మండల ముస్లిం సదర్ ఎస్‌కే సయ్యద్ అలీ, మసీదు కమిటీ సదర్ హనీఫ్, సయ్యద్ జలాలుద్దీన్, సుభాని, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

తల్లాడ: తల్లాడలో ముస్లింలకు అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అహ్మద్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు షేక్ అక్బర్, షేక్ ఖదీర్‌పాషా సహకారంతో 500 కుటుంబాలకు తోఫా అందజేశారు. కార్యక్రమంలో సదర్ మస్తాన్, మెహరాజ్ గాలీబు, మజార్, జానీపాషా పాల్గొన్నారు.

ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో..

ముదిగొండ: ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో కమలాపురంలో.. 400మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మహబూబ్, కార్యదర్శి తాజుద్దీన్‌బాబా, సంయుక్త కార్యదర్శి సలావుద్దీన్, కోశాధికారి ఖాసీం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.